క్లుప్తంగా

చిత్రపటాల పంపిణీ

మండవల్లి: నియోజకవర్గ పరిధిలోని 250 పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలకు విలువైన భారత మాత చిత్రపటాలను డీపీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం తరఫున సోమవారం అందజేశారు. కార్యక్రమంలో విశ్వనాథుని రామోజీరావు, యాసం నరేంద్ర, కందుల వెంకటేశ్వరరావు, బండి దివాకర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

పామర్రు(పమిడిముక్కల): మండలంలోని కపిలేశ్వరపురంలో ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ బుల్లా నాగమణి ప్రారంభించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించాలన్నారు. ఉప సర్పంచ్ గూడూరు శివరామకృష్ణ ప్రసాద్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఈఓపీఆర్డీగా ఆనందబాబు

మండవల్లి: మండవల్లి ఈఓపీఆర్డీగా బీ ఆనంద బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఆనందబాబును ఉన్నతాధికారులు మండవల్లి మండలానికి బదిలీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌చార్జి ఈఓపీఆర్డీగా ఎస్‌వీ రాధిక పనిచేశారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

తోట్లవల్లూరు: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తున్నారని మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర పేర్కొన్నారు. మండలంలోని చాగంటిపాడులో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సోమవారం సాయంత్రం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం చేయటంతోపాటు ప్రజాభిప్రాయ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని రాజేంద్ర సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్‌ను ఆయన అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, దేవరపల్లి సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కన్వీనర్ మర్రెడ్డి శేషిరెడ్డి, బ్యాంకు అధ్యక్షుడు అళ్ల సాంబిరెడ్డి, నాయకులు దేవరపల్లి చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

గుడివాడ టౌన్: స్థానిక దనియాల పేటలోని ప్రణవాశ్రమంలో ది ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన క్యాపిటల్ ఆసుపత్రి వైద్య బృందం సారథ్యంలో బీపీ, షుగర్, గుండె పరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షల అనంతరం అవసరమైనవారికి కళ్లజోళ్లు, శుక్లాలు ఉన్న వారికి ఉచిత ఆపరేషన్‌లు నిర్వహిస్తామన్నారు. క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, ఫౌండర్ అధ్యక్షుడు ఎల్‌ఈ వెంకటేశ్వరరావు, మాజీ గవర్నర్ బొగ్గారపు తిరుపతయ్య, శివరామకృష్ణ, కుటుంబరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

పామర్రు: మండల పరిధిలో పేకాట శిబిరాలపై దాడులు చేసి అరెస్టులు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ కనుమూరులో పేకాట ఆడుతున్న ఏడుగురిని, కూర్మాపురంలో నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని తెలిపారు. వారి నుంచి రూ.8850, రూ.2200 వంతున స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

గ్రీన్ విలేజ్ పరిశీలన

మండవల్లి: కైకలూరు వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్లనిర్మాణ పురోగతిని, మెరక, పూడిక పనులను పరిశీలించి సమీక్షించారు. అధికారులు, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.

12 పాఠశాలలకు ఇంటర్నెట్ కనెక్షన్

కూచిపూడి(మొవ్వ): చల్లపల్లి సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల్లో తొలి విడతగా 12 పాఠశాలలకు తొలిసారిగా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని చల్లపల్లి డీఈ బి.రాకేష్ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మొవ్వ మండలం కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర ఓరియంట్ పాఠశాలకు మంజూరైన ఇంటర్నెట్ కనెక్షన్‌ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నే లక్ష్మీకుమారితో కలిసి డీఈ లాంఛనంగా ప్రారంభించారు. రెండో విడతగా మరో 20 పాఠశాలలకు కనెక్షన్లు ఇచ్చే అవకాశాలు ఉన్నామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందించిన నేపథ్యంలో ఈ అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు. హైగ్రేడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించటం వలన ఒకే కాలంలో అనేక మంది విద్యార్థులు ఒకే సమయంలో వినియోగించు కోవచ్చని పేర్కొన్నారు. కూచిపూడి టెలిఫోన్ ఎక్స్ఛేంజి జేఈ కే దినేష్, నాట్య కళాపీఠం లైబ్రేరియన్ వైపీ ఫణికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

మండవల్లి: మండలంలోని పెరికెగూడెం ఎంపీయూపీ స్కూల్‌లో నాడు-నేడు పనులను ఎంఈఓ కె.నరేష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. తొలుతగా రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యాబోధనపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. హెచ్ఎం డి.రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీల ప్రగతికి పట్టం

- ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం
- గుడ్ గవర్నెన్స్‌లో చోరగుడి పంచాయతీకి స్టేట్ అవార్డు
- ఉత్తమ సర్పంచులు, కార్యదర్శులకు సన్మానం
- పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



కలెక్టర్, ఎమ్మెల్యే నుంచి అవార్డు అందుకుంటున్న మండవల్లి గ్రామ సర్పంచి ఝాన్సి

పామర్రు(పమిడిముక్కల): పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా 9 అంశాల్లో ప్రతిభ చూపిన పంచాయతీలకు ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు దక్కాయి. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ 73వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చిన సందర్భంగా ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామ పంచాయతీకి రాష్ట్ర స్థాయిలో విత్ గుడ్ గవర్నెన్స్ అవార్డు వరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 27 పంచాయతీలను ఎంపిక చేయగా వీటిలో పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామానికి దక్కింది. తాడేపల్లిలో పంచాయతీ రాజ్ కార్యాలయంలో పీఆర్ కమిషనర్ సూర్యకుమారి చేతుల మీదుగా చోరగుడి సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి అవార్డును సోమవారం అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడ్‌గవర్నెన్స్ అవార్డు సాధించినందుకు సంతోషంగా ఉన్నదని గ్రామ సర్పంచ్ పూర్ణకుమారి తెలిపారు. జిల్లా స్థాయిలో గుడ్ హెల్త్‌లో అవార్డు లభించడం ఆనందంగా ఉన్నదన్నారు. అనంతరం కమిషనర్ ఇచ్చిన గుడ్ గవర్నెన్స్ అవార్డును సర్పంచ్, కార్యదర్శి వెంకటరమణ ప్రదర్శించారు.

కార్మికులకు సన్మానం

పామర్రు: పంచాయతీ రాజ్ జాతీయ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ సన్మానించారు. మండల పరిధిలో 16 ఎంపీటీసీలలో 8 మంది మహిళలు, అదే విధంగా 25 గ్రామ పంచాయతీల్లో 15 మంది సర్పంచ్‌లు మహిళలే అని అన్నారు. అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే బి.జ్యోతిబసు, మాదుగుల నూకాలమ్మ, ధనాల కరుణలను ఘనంగా సన్మానించారు. డీఎల్ డీవోలు సుబ్బారావు, నాంచారరావు, ఎంపీడీవో వై రామకృష్ణ, ఎంపీటీసీ రత్నకుమారి, గ్రామాల సర్పంచ్, సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు సోమేశ్వరరావు, సుబ్రమణ్యం, వలంటీర్లు పాల్గొన్నారు.

పామర్రు: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కేతావతు కస్తూరి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సభ్యులతో కలిసి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించామన్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, గ్రామ కార్యదర్శి సలీం, ఈవోపీఆర్డీ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికై న పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో విత్ గుడ్‌గవర్నెన్స్ విభాగంలో చోరగుడి పంచాయతీ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో గుడ్ హెల్త్ పంచాయతీగా కూడా ఎంపిక కావడం విశేషమని అన్నారు. తాండకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, కార్యదర్శి తాడిగడప సునీత, వీరంకి సర్పంచ్ కార్యదర్శులు కాసాని నాగేశ్వరమ్మ, ప్రసాద్, పత్తెలంక సర్పంచ్ కార్యదర్శులు సయ్యద్ ఇదయ్ తుల్లా, ప్రసాద్‌లను సన్మానించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీడీవో సుధా ప్రవీణ్, తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కనకవల్లి గ్రామ పంచాయతీకి (6 విభాగాల్లో అవార్డులు), భద్రిరాజు పాలెం (5), వల్లూరుపాలెం (5), కుమ్మమూరు (3), పెనమకూరు (2), యాకమూరు (2), గరికపర్రు (1), ఐలూరు (1), రొయ్యూరు (1), తోట్లవల్లూరు (1) గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులను ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు బహూకరించారు. వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మరీదు వెంకట శివమధుబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీరాజ్ చట్టం అత్యంత కీలకమని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల కమిటీ అధ్యక్షుడు టి.అప్పారావు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో మండవల్లి పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైన సందర్భంగా ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ మెండా ఝాన్సి, కార్యదర్శి తోట శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. 2005 ఐక్య వేదిక ప్రచురణ పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రజుమంలో వార్డు సభ్యులు పసుపులేటి నాంచారయ్య, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: గ్రామ స్వరాజ్యంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేసిన సర్పంచ్‌లు, కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సత్కారసభ నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన పెయ్యేరు, పెదపాలపర్రు సర్పంచ్లు అల్లు సుశీల, గంటా రాకేష్‌తో పాటు మండల స్థాయిలో ఎంపికైన పంచాయతీల సర్పంచ్‌లను కార్యదర్శులను అవార్డులతో ఈవోపీఆర్డీ విజయసారథి ఆధ్వర్యంలో సత్కరించారు. వైస్ ఎంపీపీ రాచూరి రాధా, బొర్రా శేషుబాబు, శీలం రామకృష్ణ, పేరే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నందివాడ మండలానికి 27 అవార్డులు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలోని వివిధ గ్రామాలకు 27 ఉత్తమ పంచాయతీ పురస్కారాలు అందాయని ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి వివిధ అంశాలలో ప్రతిభను కనపర్చిన గ్రామ పంచాయితీలకు ఈ పురస్కారాలు ఇచ్చారు. అత్యధికంగా ఇలపర్రు గ్రామానికి 8 అంశాలలో, జనార్ధనపురం 5, గండేపూడి 3, పొనుకుమాడు 3, పెదవిరివాడ 2, రుద్రపాక, కుదరవల్లి, నందివాడ, అరిపిరాల, పోలుకొండ, తుమ్మలపల్లి గ్రామాలకు ఒక్కొక్క అంశంలో ఉత్తమ పురస్కారాలు అందాయి. ఎంపీపీ పెయ్యల ఆదాం, వైస్ ఎంపీపీ కె.జయరాజు చేతుల మీదుగా ఈ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జి. శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కందుల నాగరాజు, సరెళ్ల నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



పీఆర్ కమిషనర్ సూర్యకుమారి నుంచి అవార్డు స్వీకరిస్తున్న చోరగుడి సర్పంచి పూర్ణకుమారి

కైకలూరులో..

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నికైన సర్పంచ్‌లను సత్కరించారు. ఎంపీపీ అడవి వెంకట కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జిల్లా, మండల స్థాయిలో పురస్కారాలకు ఎంపికైన సర్పంచ్‌లు, కార్యదర్శులను సత్కరించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం

మండవల్లి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ పంచాయతీలుగా అల్లినగరం, అప్పాపురం, అయ్యవారిరుద్రవరం, చింతలపూడి, కానుకొల్లు, లింగాల, మండవల్లి, నుచ్చుమిల్లి, పసలపూడి, పెరికెగూడెం, పుట్లచెరువు, సింగనపూడి గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులను ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), జెడ్పీటీసీ సభ్యులు ముంగర విజయనిర్మల, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి ఘనంగా సత్కరించారు. ఈఓపీఆర్డీ బి.ఆనందబాబు పాల్గొన్నారు.

మొవ్వ: జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అవార్డులు సాధించిన పంచాతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులను మండల స్థాయి అధికారులు సన్మానం చేసి అభినందిచారు. మండలంలో అత్యధికంగా పెడసనగల్లు గ్రామానికి 8 అవార్డులు, మొవ్వ గ్రామానికి 5, గూడపాడు, పెదపూడి గ్రామాలకు మూడేసి అవార్డులు, యద్దనపూడి, నిడుమోలు, గ్రామాలకు రెండేసి, అయ్యంకి, చినముత్తేవి, మొవ్వపాలెం, వేములమడ గ్రామాలకు ఒకటి వంతున పంచాయితీ రాజ్ అవార్డులు వచ్చాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, ఈవోలను ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, తహసీల్దార్ సీహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్‌లు సర్టిఫికెట్‌లు పంపిణీ చేసి శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండవల్లి: ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చేతుల మీదుగా మండవల్లి గ్రామ పంచాయతీకి హెల్దీ పంచాయతీ జిల్లా అవార్డును సర్పంచ్ మెండా ఝాన్సి సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- పెదపాలపర్రులో గడప గడపకు మన ప్రభుత్వం



పెదపాలపర్రులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలో మహిళల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదపాలపర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలతో ఎమ్మెల్యే మహిళల కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అమలు తీరును తెలుసుకున్నారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే తొలుత ఆర్థికంగా బలపడాలన్నారు. ఇందుకోసం చేయూత, ఆసరా, కాపునేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలను అమలు చేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. నామినేటెడ్ పదవుల పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. దీనిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు అభూతకల్పనలతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. దీనిని గ్రహించి మహిళలంతా జగనన్నకు అండగా నిలవాలని కోరారు. పింఛన్లు అందుతున్న ప్రతి ఒక్కరు రాబోయే కాలంలో ప్రభుత్వానికి మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో వీటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మేడేపల్లి దుర్గ, సొసైటీ అధ్యక్షుడు బొప్పన ప్రసాద్, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు చల్లగుల్ల శ్రీకాంత్, మెరుగుమాల గోవిందరాజులు, మెరుగుమాల వెంకటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, షేక్ అల్లాభక్షు, బొర్రా శేషుబాబు, శీలం రామకృష్ణ, పార్టీ సోషల్‌మీడియా మండల కన్వీనర్ పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' విజయవంతం

వైఎస్సార్ సీపీ నాయకులు



స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలనకు పూర్తి మద్దత్తు ఇస్తున్నారనడానికి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం విజయవంతం అవడమే నిదర్శనమని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. జగనన్న పాలనలో పేదలకు అందుతున్న సంక్షేమ ఫలాలు విద్య, వైద్యం, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలం కేటాయింపు, ఇళ్ల నిర్మాణం ఇతర సంక్షేమ కార్యక్రమాలపై నిర్వహించిన మెగా సర్వేలో 79 లక్షల మిస్‌కాల్స్ రావడం ప్రజలకు తమ ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని స్థిరపరుస్తుందన్నారు. ఈ మెగా సర్వేలో పాల్గొన్న జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహ సారథులు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సర్వే ఫలితాలు తెలుసుకున్న తెలుగుదేశం నాయకులకు మతి భ్రమించి పిచ్చిపిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఇప్పటికే వారి పతనం వారికి కళ్లకు కట్టినట్లు తెలియడంతో అసత్య ప్రచారాలకు పూనుకుంటున్నారన్నారు. పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, గొర్ల శ్రీను, ఎంవీ నారాయణరెడ్డి, చింతల భాస్కరరావు, పీరిశెట్టి నరసింహరావు, మట్టా జాన్‌విక్టర్, వెంపటి సైమన్, చుండూరి శేఖర్, టి.రమణకుమార్, మీగడ రామరాజు, అలిబేగ్, దుడ్డు చిన్నా, కృష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఎస్పీ సత్యానందం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఏవో నాగ శివరాణి

గుడివాడ టౌన్: శాంతి భద్రతలు కాపాడటంతో పాటు సమాజ సేవకూడా పోలీస్ శాఖలో ఓ భాగమని డీఎస్పీ ఎస్.సత్యానందం అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతిరోజు ముందు మజ్జిగ, అనంతరం తాగునీటి సరఫరా సాయంత్రం వరకు ఉంటుందన్నారు. ఈ వేసవికాలం పూర్తయ్యే వరకు సేవలు కొనసాగిస్తామన్నారు. వన్ టౌన్, టూటౌన్ సీఐలు కె.గోవిందరాజులు, తులసీధర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానక్షేత్రం ఆధ్వర్యంలో..

రమణమహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రం ఆధ్వర్యంలో స్థానిక యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా మజ్జిగ పంపిణీ చేశారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ధ్యాన కేంద్ర ఫౌండర్ ట్రస్టీ జి. రాజకుమారి, దేవి, మాధవి, పద్మ, రాజేష్, చందు, ప్రసన్న పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో..

పామర్రు: స్థానిక బందరు రోడ్డులోని రోష్న ఎరువులు, పురుగు మందుల షాపు అధినేత కె.శ్రీధర్ సౌజన్యంతో 'మానవత' ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పామర్రు ఏవో వీ నాగశివరాణి శనివారం ప్రారంభించారు. దాత సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. మానవత రిజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానవత పామర్రుశాఖ ప్రెసిడెంట్ బొమ్మారెడ్డి కోటిరెడ్డి, కన్వీనర్ ఎస్ త్రివిక్రమరావు, కో కన్వీనర్ ఐవీఎస్ మనోహరరావు, డైరెక్టర్ కె.శ్రీధర్, వైఎస్ఎన్ ప్రసాద్, తుంగల వేణు ప్రసాద కె.రాజ, బి.శ్రీనివాసర్‌రెడ్డి, దావులూరు ప్రసాద్, ఎస్ అజయ్‌లు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విజ్ఞానాన్ని అందరికీ అందించండి



శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విజ్ఞాన భావజాలాన్ని అందరికీ అందించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక పంచాయతీ జాన్‌పేట జగనన్న గ్రీన్ విలేజ్ వద్ద నవయాన్ బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం, బుద్ధ విహార్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, కాన్ఫరెన్సు హాలు ఉండటం వల్ల ఎంతో మంది యువతీ యువకులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కేంద్రం నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. నవయాన్ బుద్ధిస్ట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగలపూడి విజయ్, కమిటీ అధ్యక్షులు తలారి జాన్, ఎంపీపీలు అడవి కృష్ణ, రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ తలారి మణి, ఎంపీటీసీ సభ్యులు పట్టపు బాలమ్మ, తమ్మిశెట్టి లక్ష్మి, సర్పంచ్ దానం నవరత్నకుమారి, ఉపసర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉప్పలపాటి నాగమణి, గండికోట ఏసుబాబు, బేతపూడి ఏసోబురాజు, నాయకులు కన్నా రమేష్, తులసి పూర్ణ, సంఘ కోశాధికారి పాణెం కిరణ్ బాబు, కార్యదర్శి కుమ్మరిగుంట మదన్, డైరెక్టర్లు కూనవరపు సతీష్, డాక్టరు మౌనిజ, పాణెం కిషోర్ బాబు, కుర్మేళ్ల ప్రసాద్ బాబు, దానం ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్ షిప్‌లు పంపిణీ

గుడ్లవల్లేరు: అమెరికా ఆధారిత నార్త్ సౌత్ ఫౌండేషన్ సంస్థ విజయవాడ చాప్టర్ శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీతో పాటు స్థానిక ఏఏఎస్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 60 మంది విద్యార్థులకు రూ.11.40 లక్షల మెరిట్ స్కాలర్ షిప్‌లను సోమవారం అందించారు. ఏటా రాష్ట్రంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలను గుర్తించి ఆ కళాశాలల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఈ స్కాలర్లను ఇస్తున్నామని లయన్ సూరపనేని వెంకటరత్నం అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఇచ్చారు. ముఖ్య అతిథి గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, జి.వి.వి.సత్యనారాయణ, సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణకుమార్ పాల్గొన్నారు.

పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి



ముదినేపల్లి రూరల్: ఎస్ఏ-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని వడాలి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బీఎస్ నాగేశ్వరరావు అన్నారు. కాంప్లెక్స్ పరిధిలోని వడాలి-1, వడాలి-2, చేవూరుపాలెం ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న ఎస్ఏ-2 పరీక్షలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులు ఓఎమ్మార్ షీట్లను సక్రమంగా పూరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల పరీక్షా పత్రాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు.

నేడు మాతా జయలక్ష్మి జయంతి

మండవల్లి: శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో మంగళవారం మండలంలోని లోకుమూడి గరువులోని దత్తాశ్రమంలో శ్రీ మాతా జయలక్ష్మి జయంతి, శంకర జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా భక్తులతో లలితా సహస్రనామ పారాయణ, కుంకుమ పూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్నప్రసాద వినియోగం జరుగుతుందని తెలిపారు.

నేటి ముగింపు సభను జయప్రదం చేయండి

ముదినేపల్లి రూరల్: మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారంతో పూర్తవుతున్న సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య కోరారు. మండలంలోని పెదపాలపర్రులో సోమవారం మాట్లాడుతూ ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఇప్పటికే పూర్తికాగా ముదినేపల్లి మండలంలో మంగళవారంతో పూర్తవుతుందని చెప్పారు. పెదపాలపర్రులో మధ్యాహ్నం ముగింపు బహిరంగసభకు ఏర్పాటు చేశామన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, నామినేటెడ్ నేతలు, అభిమానులు విజయవంతం చేయాలన్నారు.

పంట కాలువ అభివృద్ధి పనులు

మండవల్లి: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంటీవి నవీన్ పేర్కొన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో రూ.14 లక్షల అంచనా విలువతో పంట కాలువ పనులను 74 మంది ఉపాధి కూలీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కచ్చితమైన కొలతలతో పనులు చేయాలన్నారు. పంట కాలువలు అభివృద్ధి చేయడం వల్ల సాగు, తాగునీటి సమస్య తీరుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.